

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States


| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 115 | ది.4-7-2025 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 115 | Date : 4-7-2025 | Friday | Pages : 8 | Rs.1/- |


## ముఖ్యమంత్రి ఘనంగా వీడ్కోలు

**కుప్పం, జూలై 3 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా కుప్పం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని గురువారం సాయంత్రం 5.10 నిమిషాలకు ప్రత్యేక హెలికాప్టర్ లో బెంగళూరుకు బయలుదేరి వెళ్ళారు. గురువారం సాయంత్రం శాంతిపురం మండలం తుమ్మిశి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి బెంగళూరులోని హాల్ విమానాశ్రయానికి వెళ్లి అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరి వెళ్లారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఘన వీడ్కోలు పలికిన వారిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## చిల్లిగవ్వ ఇవ్వని వ్యక్తులు పీ4పై విమర్శలా?

- సామాజిక బాధ్యతగా గతంలో జన్మభూమి.. ఇప్పుడు పీ4
- బనకచర్లతో ఎవరికీ నష్టం లేదు
- మామిడి రైతుల సమస్యలు తీరుస్తాం.. రైతులకు మాపై నమ్మకం ఉంది
- కుప్పంలో మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**కుప్పం, జూలై 3 (వార్తాప్రభ) :** చిల్లిగవ్వ ఇవ్వని వారు పీ-4 విధానాన్ని విమర్శిస్తున్నారని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. పేద రికం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ముందుకెళ్తుంటే.. దాన్ని అడ్డుకునేందుకు కొందరు రకరకాల విమర్శలు చేస్తున్నారని చంద్రబాబు అన్నారు. కుప్పంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు వివిధ అంశాలపై స్పందించారు. మీడియా సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "పేదల్ని ఆదుకునేందుకు మార్గదర్శకుల్ని అన్వేషిస్తుంటే ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వ వనరుల్ని దోచుకోవడం తప్ప చిల్లిగవ్వ ఖర్చు పెట్టని వాళ్లు రాజకీయాలు చేస్తున్నారు. సామాజిక బాధ్యత కింద సమాజానికి ఏదైనా చేస్తూనే ఉండాలి. గతంలో జన్మభూమి పిలుపునిచ్చాను, ఇప్పుడు పీ4 పేరిట కార్యక్రమం చేపట్టాం. గతంలో నేను చేసిన సాయంతో బాగా చదువుకుని అమెరికాకు వెళ్లి డబ్బులు సంపాదించిన వ్యక్తులు ఇప్పుడు మార్గదర్శకులుగా మారుతున్నారు. కుప్పం నియోజకవర్గంలోని తిమ్మరాజుపల్లి గ్రామ పేదలను పీ4 ద్వారా ఆదుకుంటామని ఓ కుటుంబం ముందుకు వచ్చింది. ఈ స్ఫూర్తినే నేను కోరుకుంటున్నాను. ప్రజలు సహకరిస్తుంటే.. కొందరికి నచ్చడం లేదు. కానీ ప్రభుత్వం తనపని తాను చేసుకునిపోతూనే ఉంటుంది. ఆర్థిక అసమానతలు తగ్గించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే మా లక్ష్యం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం లేదు..** "బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టంలేదు. కొందరు దీనిపై అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారు. తెలంగాణాలో చాలా ప్రాజెక్టులకు నేనే శంకుస్థాపనలు చేశా. గోదావరిలో నీళ్లు ఎగువన ఉన్న రాష్ట్రాలు, దిగువన ఉన్న రాష్ట్రాలూ వినియోగించుకోవచ్చు. రెండు వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి... ఆ నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలకూ ప్రయోజనం. గోదావరిపై తెలంగాణా కట్టిన ప్రాజెక్టులను నేను వ్యతిరేకించలేదు. రాబోయే రోజుల్లో అతి పెద్ద సవాలు ఆరోగ్యమే. పేదలకు ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా అత్యాధునిక సౌకర్యాలనూ పేదలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. కుప్పంలో టాటా భాగస్వామ్యంతో డీజీ నెర్వ్ సెంటర్ ప్రారంభించాం. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాం. నా నియోజకవర్గం కుప్పంలో ఇంటింటికీ ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించా. తెలుగుదేశం పార్టీకి ఓ యంత్రాంగం ఉంది. మాది కేడర్ బేస్డ్ పార్టీ. నెల రోజులపాటు జరిగే కార్యక్రమంలో లీడర్లు.. కేడర్ అంతా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తారు. అలాగే లోటుపాట్లు ఏమైనా ఉన్నా.. తెలుసుకుంటారు." అని సీఎం వెల్లడించారు.

**మామిడి రైతులను ఆదుకుంటాం..** "కూటమి ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తోంది. సమర్థవంతంగా సమస్యల్ని పరిష్కరిస్తాం. తల్లికి వందనం పథకాన్ని ఏడుగురు పిల్లలు ఉన్నా ఇచ్చాం. ఒక్క కుటుంబానికి రూ.1.05 లక్షలు లబ్ధి కలిగింది. పేదల సేవలో ద్వారా 64 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. ఏడాదికి 34 వేల కోట్లు వ్యయం చేస్తున్నాం. ముందుగా చెప్పినట్టే ఏప్రిల్ నెల నుంచే పెంచిన పెన్షన్లు ఇచ్చాం. వాలంటీర్లు లేకపోతే పెన్షన్లు ఇవ్వలేమని నానా యాగీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డులు తారుమారు చేసేశారు. ప్రజలు చేస్తున్న 10 ఫిర్యాదుల్లో 8 భూ వివాదాలవే ఉంటున్నాయి. బ్లాక్ చెయిన్ ద్వారా ఈ సమస్యను సరిచేస్తున్నాం. గతంలో ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ల్యాండ్ రికార్డులు నిర్వహించిన రాష్ట్రం. మంచి రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం నాశనం చేసింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకుంటోంది. గతంలో ఎప్పుడైనా మామిడికి అదనంగా రూ.4 ఇచ్చి కొనుగోలు చేశారా..? ఈసారి దిగుబడి బాగా వచ్చింది, అంతర్జాతీయ మార్కెట్లో సమస్య ఏర్పడింది. పండించిన పంటకు విలువ జోడింపు, ఫుడ్ ప్రాసెసింగ్ చేయాల్సి ఉంది. మామిడి రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. పల్ప్ కంపెనీలు సిండికేట్ అయ్యాయనీ అంటున్నారు. దీన్ని సెట్ చేస్తాం. శవరాజకీయాలు చేసిన వారు ఇప్పుడు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారు. మామిడి రైతుల సమస్యలను మేం పరిష్కరిస్తాం.. మాపై రైతులకు నమ్మకం ఉంది. గతంలో డ్రిప్ ఇరిగేషనుకు నిధులు ఇచ్చారా..? ఏనాడైనా హార్టీకల్చర్ సాగును పట్టించుకున్నారా..? ఇప్పుడేదేదో మాట్లాడితే రైతులు నమ్మరు. అన్నదాత సుఖీభవకు మేం రూ.20 వేలు ప్రకటించాం. గత ప్రభుత్వం 7 వేలే ఇచ్చింది." అని చంద్రబాబు చెప్పారు.

**ఫేక్ ప్రచారం.. ఫేక్ రాజకీయం..** "ఫేక్ ప్రచారాలతో రాజకీయాలను దిగజారుస్తున్నారు.

## హైదరాబాద్‌కు ప్రపంచ నగరాలతోనే పోటీ

– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్
- వందేళ్ల లక్ష్యంతో 'విజన్-2047' ప్రణాళికను రచిస్తున్నామన్న ప్రభుత్వం
- పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ
- తయారీ రంగంలో 9 శాతానికి పైగా వృద్ధి సాధించామన్న మంత్రి శ్రీధర్ బాబు
- 15 రోజుల్లోనే పరిశ్రమల అనుమతులు మంజూరు చేస్తున్నామని వెల్లడి



**హైదరాబాద్,జూలై 3 (వార్తాప్రభ) :** తెలంగాణ రాజధాని హైదరాబాద్ దేశంలోని ఇతర నగరాలతో పోటీ పడటం లేదని, ప్రపంచంలోని అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాబోయే వందేళ్లను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు రచిస్తున్నామని స్పష్టం చేశారు. గురువారం నాడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించారు. అక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్కుతో పాటు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ విభాగాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఒక 'ఫ్యూచర్ సిటీ'ని అందిస్తోందని పేర్కొన్నారు. "రానున్న వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని 'విజన్-2047' ప్రణాళికను రూపొందించాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశీ కన్సల్టెంట్లు పని చేస్తున్నారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ కల్పించి, వారి వ్యాపారాలు లాభదాయకంగా సాగేలా చూసే బాధ్యత మాది" అని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అభివృద్ధిలో తెలంగాణ.. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలతో పోటీ పడుతోందని తెలిపారు. అంతకుముందు మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో తయారీ రంగం 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని వివరించారు. ప్రభుత్వం ఇటీవల గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ఆమోదించిందని గుర్తుచేశారు. కొత్త పరిశ్రమల ఏర్పాటు కోసం 4,200 దరఖాస్తులు రాగా, వాటిలో 98 శాతం దరఖాస్తులను కేవలం 15 రోజుల్లోనే పరిష్కరించామని చెప్పారు. సింగిల్ విండో విధానం ద్వారా పారదర్శకంగా, వేగంగా అనుమతులు మంజూరు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి మీడియేషన్ ఫర్ ద నేషన్ క్యాంపైన్

- ఈ నెల 5 న నిర్వహించే రెండవ జాతీయ లోక్ అథాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ బి.ఎస్.వి.హిమబిందు



**అమరావతి,జూలై 3 (వార్తాప్రభ) :** దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలనే లక్ష్యంతో సుప్రీం కోర్టు మీడియేషన్ మరియు కన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీ ఈ నెల 1 వ తేదీ నుండి 90 రోజుల పాటు నిర్వహిస్తున్న "దేశవ్యాప్త మధ్యవర్తిత్వ క్యాంపైన్" ను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యారు సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ (డిస్ట్రిక్టు అండ్ సెషన్స్ జడ్జి) బి.ఎస్.వి.హిమబిందు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు మరియు ప్రీ-లిటిగేషన్ కేసులను పరిష్కరించేందుకు ఈ నెల 5 వ తేదీన నిర్వహించే 2 వ జాతీయ లోక్ అథాలత్ ను కూడా సద్వినియోగం చేసుకోవాలనీ వారు కోరారు. బుధవారం రాష్ట్ర సచివాలయం దగ్గర్లోనున్న రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో వారు పాత్రికేయులతో మాట్లాడుతూ మీడియేషన్ ఫర్ ద నేషన్ క్యాంపైన్ మరియు లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీచేసుకుంటే ఇరు పక్షాలు విజయం సాధించినట్లే అన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులను పరిష్కరించుకునేందుకు ఈ నెల 1 వ తేదీ నుండి సెప్టెంబర్ 30 వ తేదీ వరకు 90 రోజులపాటు దేశవ్యాప్తంగా మీడియేషన్ ఫర్ ద నేషన్ క్యాంపైన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెలలో పరిష్కరించ దగ్గ కేసులను గుర్తించి, మధ్యవర్తిత్వం ద్వారా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకై మధ్యవర్తిత్వంలో శిక్షణ పొందిన దాదాపు 893 మంది విశ్రాంత న్యాయమూర్తులు, సమాజ సేవకులు మరియు న్యాయవాదులకు ఆయా కేసులను అప్పగించి, వారి మధ్యవర్తిత్వంలో పరిష్కారమైన కేసులకు కోర్టులో రాజీ మార్గంలో తీర్పు ఇవ్వడం జరుగుతుందన్నారు. సాధారణంగా ఏ కోర్టులో అయినా తీర్పు చెపితే, ఎవరో ఒకరు మాత్రమే విజయం సాధించే అవకాశం ఉంటుందని, దాని పైన అప్పీళ్లకు కూడా వెళ్ళే అవకాశం వుందని ఆమె తెలిపారు. అలా కాకుండా మధ్యవర్తిత్వం ద్వారా కానీ లేదా లోక్ అదాలత్ ద్వారా గాని పరిష్కరించుకున్నట్లైతే, కక్షిదారులు ఇరువురూ విజయం సాధిస్తారన్నారు. అదే విధంగా, జాతీయ న్యాయసేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు ఏడాదికి 3 నుండి 4 జాతీయ లోక్ అథాలత్ లను నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 5 వ తేదీన 2వ జాతీయ లోక్ అథాలత్ ను రాష్ట్రంలోని అన్ని న్యాయస్థానాల్లోనూ, హైకోర్టులోనూ మరియు విశాఖపట్నంలోని డెట్ రికవరీ ట్రిబ్యునల్ లోనూ ఈ అథాలత్ లను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ అథాలత్ తో వివాహ, ఆస్తి, సివిల్ తగాదాలు, మనీ సూట్లు, వాహన ప్రమాదాల ఇన్సూరెన్స్ కేసులు. చెక్ బౌన్స్ కేసులు మరియు రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులను కూడా రాజీ చేసుకోవచ్చని ఆమె వివరించారు. హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ, 13 డిఎల్ఎస్ఏ లు మరియు 147 ఎంఎల్ఎస్ఏ లు గత కొద్ది కాలంగా కృషి చేసి లోక్ అదాలత్ లో రాజీపడ దగ్గ కేసులు మొత్తం 1,15,071 రాష్ట్రంలో ఉన్నట్లు గుర్తించడం జరిగిందని వారు తెలిపారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడం వల్ల కక్షిదారుల సమయం డబ్బు కూడా ఆదా అవుతుందని, మానవ సంబంధాలు మెరుగుపడతాయని వారు వివరించారు. కక్షలు కార్పణ్యాలకు పోకుండా లోక్ అథాలత్ లో రాజీపడడటమే రాజమార్గమనే విషయాన్ని కక్షిదారులు అందరూ గుర్తించాలనీ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉప కార్యదర్శి డాక్టర్ హెచ్.అమర రంగేశ్వర రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్యాటర్న్ ఇన్ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ రవినాథ్ తిలహరి మార్గదర్శకత్వంలో వారి సూచనల మేరకు జాతీయ లోక్ అథాలత్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. సహాయ కార్యదర్శి ఎన్. జే.రావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రాధాన్యం

- తాగు సాగునీరు సమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక
- వారం రోజుల్లో ముఖ్యమంత్రి ప్రత్యేక సమీక్ష
- సమీక్ష సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు



**విజయవాడ,జూలై 3 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర ప్రజలకు సాగు, తాగు నీరందించే లక్ష్యంతో పెండింగ్ ప్రాజెక్టులను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులపై మంత్రి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చే వారం ముఖ్యమంత్రి స్వయంగా ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై, వాటికి ఇవ్వాల్సిన ప్రాధాన్యతపై ప్రత్యేక సమీక్ష నిర్వహించబోతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. 2014- 19 కాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రయోజనార్థం అనేక ప్రాజెక్టులను మంజూరు చేయడమే కాకుండా చాలావరకు పూర్తి చేసిందని రామానాయుడు చెప్పారు. దురదృష్టవశాత్తు 2019లో వచ్చిన వైకాపా ప్రభుత్వం, తెదేపా ప్రభుత్వం చేపట్టిన పనులు అన్నిటిని గాలికి వదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ సంవత్సర కాలంలో ఈ పెండింగ్ ప్రాజెక్టులు అన్నింటిని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఇవన్నీ పూర్తయితే ఉత్తరాంధ్ర ప్రజలకు తాగు, సాగునీరు సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందన్నారు. 90శాతం పనులు పూర్తైన వంశధార స్టేజ్-2, ఫేజ్-2 మరియు తోటపల్లి బ్యారేజ్ పనులను గత ప్రభుత్వం గాలికొదిలేయడం దుర్మార్గమన్నారు . వైకాపా గడిచిన ఐదేళ్ల కాలంలో ఉత్తరాంధ్రకు చేసిన ద్రోహం అంతా ఇంతా కాదన్నారు. వంశధార- నాగావళి మరియు నాగావళి-చంపావతి అనుసంధానం బ్యాలెన్స్ పనులపై మంత్రి సమీక్షించారు. ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జైకా నిధులతో నత్తనడకన సాగుతూ నిలిచిపోయిన ఆంధ్ర రిజర్వాయర్, రైవాడ, పెద్దంకలం, పెద్దగడ్డ, వట్టిగెడ్డ, పూర్తిచేయడానికి ఉన్న అవాంతరాలపై ఆరా తీశారు . ముఖ్యమంత్రి సమీక్ష నాటికి ఏ ఏ పనులకు ఎంతెంత ప్రాధాన్యం ఇవ్వాలి. ఎంత కాలంలో పూర్తి చేస్తారు, తదితర వివరాలతో సమగ్ర నివేదికలతో సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులకు, ఇంజనీర్లకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సి, నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్ట్ ల సీఈలు, ఎస్ ఈలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కబ్జా కోరల నుంచి కాపాడండి


- ప్రభుత్వ భూములను పరిరక్షించండి
- ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడేలా భూములు కేటాయించాలి
- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**మల్కాజిగిరి,జూలై 3 (వార్తాప్రభ) :** మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని అంతాయిపల్లి లోని కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్ గిరి నియోజక వర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల, ప్రభుత్వభూముల పరిరక్షణ, ప్రజా అవసరాలకు అనుగుణంగా భూముల కేటాయింపులు వంటి పలు విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కార్పొరేటర్లు, సంబంధిత కాలనీ, బస్తీ వాసులు నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అన్ని కబ్జాలకు గురవుతున్నాయని కబ్జా కోరల నుంచి కాపాడి ప్రజా ఉపయోగపడే విధంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, లైబ్రరీలు, నవోదయ స్కూల్, డిగ్రీ కాలేజ్ , సబ్ స్టేషన్ల లకు భూములుకేటాయించాలని, ఎన్నో ఏళ్ళుగా ఉన్న యు ఎల్ సి (అర్బన్ సీలింగ్ ల్యాండ్) సమస్యలను పరిష్కరించాలని, భూధాన్ ల్యాండ్ ను ప్రజలకు అవసరమయ్యే విధంగా ఆట స్థలం, స్టేడియం స్థలాలకు గాని ఉపయోగించాలని, అల్వాల్ జొన్న బండ ప్రాంతంలో సర్వేనెంబర్ 22 , 23లో ప్రజల కొనుక్కున్న ప్లాట్లను కబ్జా చేసి ప్రైవేటు వ్యక్తులు రాక్ ల్యాండ్ ఎవెన్యూ అపార్ట్మెంట్లు నిర్మిస్తున్నారని, మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటిక అన్యాక్రాంతం అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు పట్టించుకోవడంలేదని సహకరించడం లేదని కలెక్టర్ గారికి స్పష్టంగా చెప్పడం జరిగిందని తెలిపారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు, లైబ్రరీలకు 15 వ ఫైనాన్స్ కమిషన్ ప్రకారం నిధులు కేటాయించి ఉన్న ప్రభుత్వ భూములు ఇప్పటివరకు కేటాయించలేదని, కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలు ,పార్కు స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని ఉదాహరణకు సర్వేనెంబర్ 844 హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ల మధ్య సరిహద్దులు సూచించక పోవడంతో దాదాపు 55 ఎకరాల స్థలం కబ్జాలకు గురి అవుతున్నాయని అలాంటి స్థలంలో నవోదయ స్కూల్లో సబ్ స్టేషన్ ఏర్పాటు చేసే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని , ఎ.డి. సర్వే చేయించాలని, ఇంతవరకు మల్కాజ్ గిరి నియోజక వర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేటాయించలేదని, ఎక్కడ బ్లూ షీట్లు ఉంటే అక్కడ కబ్జాలకు ప్రభుత్వ స్థలం గురి అవుతుందని దాని నుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాల్సి వస్తుందని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కబ్జాకోర్లకు వెన్నుదన్నుగా నిలవద్దని సూచించారు. మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటికలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని అక్కడ ఏర్పాటు చేసిన గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ఎత్తివేయాలని, ముస్లిం, క్రిస్టియన్లకు స్మశాన వాటికల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని తెలిపారు. మధురానగర్, మల్లికార్జున్ నగర్లలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న యు ఎల్ సి ల్యాండ్ సమస్యను పరిష్కరించాలని అదేవిధంగా జీవో 118 ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని కోరారు. మౌలాలి ప్రాంతంలో వోక్స్ బోర్డ్ భూములలో రిజిస్ట్రేషన్స్ జరిగేలా కృషి చేయాలని, సర్వేనెంబర్ 223 అంతయ్య కాలనీ కమ్యూనిటీ హాల్ స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించాలని, ప్రజలకు ఉపయోగపడే విధంగా షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని, అల్వాల్ లో సబ్ రిజిస్టర్ ఆఫీస్ నెలకొల్పాలని, సర్వే నెంబర్ 27 కౌకూర్ తెట్లాకుంట కుంట చెరువు కబ్జా గురి కాకుండా పరిరక్షించాలని కోరారు . మచ్చ బొల్లారం సర్వేనెంబర్ 91 లో ఒక ఎకరం 10 గుంటల దేవాదాయ శాఖ స్థలంలో శ్రీ బాలాజీ రాధాకృష్ణ దేవాలయం (మఠం) స్థలంను లీజ్ కు ఇవ్వకుండా కళ్యాణ మండపం నిర్మించాలని, మన ఊరు మనబడి కార్యక్రమాలకు అభివృద్ధి పరచాలని అంగన్వాడి సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే వినతి పత్రాలను అందజేస్తూ కలెక్టర్ కి సవివరంగా వివరించారు. అందుకుగాను కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, బిఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, మేకల రాము యాదవ్, డోలి రమేష్, శోభన్ బాబు, ఉస్మాన్, నేమూరి శ్రీధర్ గౌడ్, శివ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, హేమంత్ పటేల్, రమేష్, శ్రీనివాస్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, వంశీ, బాలకృష్ణ, మోసిన్, లక్ష్మణ్ యాదవ్, పవన్, ఉష, మారుతి ప్రసాద్, ప్రశాంత్ రెడ్డి, అరుణ్ కుమార్, లియోనార్డ్, వివిధ కాలనీ ,బస్తీ వాసులు, కుల సంఘాల నాయకులు, మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్త పరిశ్రమల కోసం 4 వేలకు పైగా దరఖాస్తులు : మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, జూలై 3 (వార్తాప్రభ) :** తెలంగాణలో కొత్త పరిశ్రమలు నెలకొల్పేందుకు వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని ఐపీ జనరల్ పార్కులో మలబార్ గ్రూప్ ఏర్పాటు చేసిన మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగంలో అభివృద్ధి ఎక్కువగా ఉందన్నారు. ప్రస్తుతం 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు స్థాపించడానికి 4200 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. వాటిలో 98 శాతం దరఖాస్తులకు 15 రోజుల్లోనే వివరాలు పరిశీలించి అనుమతులు ఇస్తున్నామని పేర్కొన్నారు. మలబార్ ఆభరణాల తయారీ యూనిట్ ద్వారా 2000 మంది తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

## జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ

**అమరావతి, జూలై 3 (వార్తాప్రభ) :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ ఈ రోజు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిశారు. సుమారు 140 రోజుల పాటు జైలు జీవితం గడిపి బుధవారం విడుదలైన ఆయన, మరుసటి రోజే జగన్‌తో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన సతీమణి పంకజశ్రీతో కలిసి జగన్ నివాసానికి వెళ్లిన వంశీ, కష్టకాలంలో తనకు, తన కుటుంబానికి అండగా నిలిచినందుకు అధినేతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్.. వంశీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు.

# ఎడిటోరియల్

## ఇంటింటికి టీడీపీ, వైసీపీ.. ఎక్కడ ఏం జరుగుతోంది?

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ప్రజల బాట పట్టాయి. ఎన్నికలు జరిగి ఏడాది కావడంతో ప్రభుత్వంలో ప్రధాన భాగస్వామి అయిన టీడీపీ 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహిస్తోంది. ఇదే సమయంలో విపక్ష వైసీపీ'రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ రెండు కార్యక్రమాల ద్వారా ఆయా పార్టీలు ఇంటింటికి వెళ్లాలనేది ముఖ్య ఉద్దేశం. ఏడాది విజయాలు చెప్పుకోవాలని టీడీపీ.. ఈ ఏడాదిలో హామీలు అమలు చేయలేదని వైసీపీ ప్రచారం చేయాలని నిర్ణయించాయి. సుమారు నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో తొలి మూడు రోజులు ఎలా జరిగింది? అన్న విషయమై ప్రజలు ఆరా తీస్తున్నారు.టీడీపీ చేపట్టిన 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో 'తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. మంత్రి నారా లోకేశ్ తన నియోజకవర్గం పరిధిలోని తాడేపల్లిలో పర్యటించారు. అదేవిధంగా క్యాబినెట్ లో ఉన్న టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా ఈ కార్యక్రమాన్ని 2వ తేదీన ప్రారంభించారు. విదేశీ పర్యటనకు వెళ్లిన కొందరు ఎమ్మెల్యేలు తమ పర్యటనను రద్దు చేసుకుని నియోజకవర్గాలకు వచ్చి, 'తొలి అడుగు' నిర్వహించారు. ఈ ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించడంతోపాటు పెట్టుబడులు, ఉద్యోగాల సృష్టి, అభివృద్ధి పనులను వివరించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురంలో రాత్రి 11 గంటల వరకు పర్యటించారు. అదేవిధంగా మంత్రి లోకేశ్ తాడేపల్లిలోని మహానాడు కాలనీలో ఇంటింటికి వెళ్లారు. ఆయనతో సెల్ఫీలు తీసుకునేందుకు మహిళలు, పిల్లలు పోటీ పడ్డారు. మరోవైపు కూటమిలో భాగస్వామ్య పక్షాలైన బీజేపీ, జనసేన ఎక్కడ కూడా 'తొలి అడుగు' కార్యక్రమంలో కనిపించలేదు. ఈ కార్యక్రమం పూర్తిగా టీడీపీ ఆధ్వర్యంలోనే జరుగుతుండటంతో అధికార వర్గాలు కూడా హాజరుకాలేదు.ఇదే సమయంలో 'రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో' నిర్వహించాలని వైసీపీ అధినేత జగన్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. గత నెల నిర్వహించిన వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో 'రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో' కింద వైసీపీ శ్రేణులు ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వివరించాలని సూచించారు. దీని కోసం ప్రత్యేక క్యూఆర్ కోడ్ ను రూపొందించి వైసీపీ శ్రేణులకు అందజేశారు. ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చంద్రబాబు ఇచ్చిన హామీలు వస్తాయని, ప్రజలు ఏ విధంగా మోసపోయారో గుర్తు చేయొచ్చని తెలిపారు.ఐదు దశల్లో ఈ కార్యక్రమం నిర్వహించాల్సివుండగా, అధినేత జగన్ చెప్పినట్లు గ్రామస్థాయిలో ఎక్కడా ఈ కార్యక్రమం ప్రారంభించిన సూచనలు కనిపించలేదు. అధినేత జగన్ సైతం బుధవారం రోజంతా తాడేపల్లిలోని తన నివాసంలోనే గడిపారు. ఇక మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఎవరూ క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు వైసీపీ ప్రకటించలేదు. అయితే ఇదే సమయంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి సమావేశాలు మాత్రం నిర్వహిస్తున్నారు. అయితే టీడీపీ ఎమ్మెల్యేలు కన్నా ముందే ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికల హామీలు గుర్తుచేయాలన్న అధినేత జగన్ ఆదేశాలు మాత్రం ఇంకా అమలు కాలేదు. అయితే కార్యక్రమ నిర్వహణకు నెల రోజుల వ్యవధి విధించడమే వైసీపీ శ్రేణులు ఇంకా కదలలేదని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## పచ్చావ పేరయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, ఇరిగినేని, దారపనేని, గుర్రం



**కనిగిరి జులై 3 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం మోపాడు గ్రామ తెలుగుదేశం సీనియర్ నాయకులు , కీర్తిశేషులు కనిగిరి మాజీ శాసనసభ్యులు ఇరిగినేని తిరుపతి నాయుడు ముఖ్య అనుచరులు పచ్చావ పేరయ్య(7 2)మృతి పట్ల కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ఇరిగినేని రవీంద్రబాబు, గుర్రం వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పామూరు మండల రాజకీయాలలో పచ్చావ పేరయ్య 40 సంవత్సరాలు క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. మోపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోరుబోయిన గిడ్డయ్య యాదవ్, దారపనేని సుబ్బారావు, పచ్చావ వెంకటేశ్వర్లు (బాబు) ఉప్పుగండ్ల లెనిన్, దేవరపు డాల్ మాల్యాద్రి, మోపాడు రిజర్వాయర్ సూపర్ వైస్ చైర్మన్ మోరు బోయిన నరసింహారావు, తెలజాల ప్రసాద్, మాధవ, గంగరాజు యాదవ్, మట్లి రాహుల్ యాదవ్, యర సింగ్ రాయుడు, మన్నెం ధనేంద్ర బాబు, గోనుగుంట ప్రభాకర్, తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## అన్నదాతకు అండగా



దేశానికి వెన్నెముక
రైతన్న లేకపోతే
దొరకవు కడుపుకు మెతుకులు
ఆరవు ఆకలి మంటలు
అభివృద్ధికి రాచబాట
జగతిలోన వెలుగు కోట
చూడంగా అన్నదాత
గౌరవించు అంచేత
క్రొవ్వొత్తిలా కరిగే
రైతే త్యాగమూర్తి
శ్రమైక్య జీవనంలో
అందరికి ఘన స్ఫూర్తి
అన్నదాతకు అండగా
వారి పక్షాన కొండగా
అందరూ ఉండాలోయ్
అనుక్షణం గుండెగా

**గద్వాల సోమన్న**
9966414580

# 24 ఏళ్ళ తరువాత ఇబ్బందులు పడుతున్న 42 కుటుంబాలు

● తమకు న్యాయం చేయాలని రోడ్డున పడ్డ 42 కుటుంబాలు ● తమకు నాయ్యం జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటాం అంటున్న 42 మంది ఫ్లాట్ ఓనర్స్ ● డిప్యూటీ సీఎం, మంత్రినారా లోకేష్, కమీషనర్, స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరి దగ్గరకు వెళ్లినా ఫలితం శూన్యం




**విజయవాడ పశ్చిమ జూలై 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**24 ఏళ్ల క్రితం ప్లాటులు కొన్నాం.. సొంతింటి కలలు సాకారం చేసుకొన్న ఆనంద కూడా లేకుండా కొందరు కుట్రలు వల్ల నేడు మేము మా నివాసాలు మావే అనే భరోసాకు భంగం కలిగించే విధంగా కొందరు వేధిస్తున్నారని 42 ప్లాట్స్ యజమానులు నేడు అల్లాడుతున్నారు. భవనిపురం కరెంటు ఆఫీసు కార్యాలయం రోడ్డు లో బాధితులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు విలేకరుల సమావేశంలో వివరించారు.2001 లో మజీద్ అనే వ్యక్తి దగ్గర 2ఎకరాల 17 సెంట్లు భూమిని వెంచర్ రూపంలో 42 మంది ఫ్లాట్ ఓనర్స్ కొనుగులు చేశామని 17 సంవత్సరాల తరువాత శ్రీ లక్ష్మి రామ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ %+%2728 అనే పేరు తో ఇది మా స్థలం అని నోటీసులు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.1981 లో మజీద్ దగ్గర శ్రీ లక్ష్మి రామ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ వారు అగ్రిమెంట్ 170000 కి అగ్రిమెంట్ చేపించుకున్నారు.మజీద్ 1982 తరువాత శ్రీ లక్ష్మి రామ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ కోర్టు కు వెళ్లారని వివరించారు. అప్పటికే శ్రీ లక్ష్మి రామ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ కోర్టు లో గెలిచారని2001 లో మజీద్ 42 ఫ్లాట్స్ వెంచర్ వేసి అమ్మేశాడు.2017 సంవత్సరం లో తరువాత శ్రీ లక్ష్మి రామ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఈ 42 ఫ్లాట్ ఓనర్స్ కి నోటీసు ఇవ్వడం జరిగింది.తరువాత శ్రీ లక్ష్మి రామ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అనుకూలంగా తీర్పు రావడం జరిగిందని బాధితులు తెలిపారు.17 సంవత్సరాలు నుండి ఈ వివాదం కోర్ట్ లో ఉన్న విషయం ఫ్లాట్ ఓనర్స్ కి తెలియజేయలేదని తామంతా మోసపోయామని 42 ప్లాట్స్ ఓనర్లు వాపోతున్నారు.2001 సంవత్సరాలు లో మజీద్ తరువాత శ్రీ లక్ష్మి రామ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఇద్దరు కలసి కోర్టు లో ఉన్న విషయం చెప్పకుండా ఫ్లాట్ ఓనర్స్ కి అమ్మారు.నిన్న ఫ్లాట్ ఓనర్ దగ్గర తరువాత శ్రీ లక్ష్మి రామ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ నుంచి 50 మంది వచ్చి ఆడవాళ్లు ను మూడు రోజుల్లో ఖాళీ చేయాలి అని బెదిరించి వెళ్లారు.1982 నుంచి కోర్ట్ లో ఉన్న స్థలాన్ని మజీద్ 42 మందికి ఎలా అమ్మాడు బ్యాంక్స్ లోన్స్ ఎలా ఇచ్చింది ఇంటికి పన్ను ఎలా ఇచ్చారు 42 మంది ఫ్లాట్ ఓనర్స్ ప్రశ్నిస్తున్నారు.తమకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య కుసిద్ధమంటున్నారమని బాధితులు తమ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విలేకరుల సమావేశంలో తంగా రవికుమార్ ,రమణ రెడ్డి మురళీకృష్ణ ,గోదావరి బాబు, నాగరాజు, పూర్ణ మహిళలు పాల్గొన్నారు.

## వెంగమాంబ సన్నిధిలో కాకొల్లు వారి మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కాకర్ల, డాక్టర్ ఉగ్ర,మాజీ ఏఎంసి దారపనేని, భాష్యం రామకృష్ణ






**కనిగిరి జూలై 3 వార్తా ప్రభ ప్రతినిధి**నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం నరవాడ గ్రామంలో వెలసి ఉన్న జగన్మాత శ్రీ శ్రీ శ్రీ వెంగమాంబ అమ్మవారి బ్రహ్మోత్సవాల అనంతరం గురువారం అమ్మవారి 16 రోజుల పండుగ దేవస్థానం నిర్వహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధువన్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు దంపతులు, కొండపనాయుడు దంపతులు, శ్రీమతి రాములమ్మల సారధ్యంలో దేవస్థానంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి 16 రోజులు పండుగలో ఉదయగిరి శాసనసభ్యులు, కాకర్ల సురేష్, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి,కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ, కృష్ణవేణి విద్యాసంస్థల అధినేత వీరేంద్రనాథ్ చౌదరి, ఒమేగా విద్యాసంస్థల అధినేత బైరెడ్డి జయరామిరెడ్డి, లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్ అధినేత వడ్లమూడి నాగేంద్ర, ఉదయగిరి టిడిపి నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు, మధుసూదన్ రావు, కామేపల్లి వెంకటరత్నం, పామూరు మండల టిడిపి నాయకులు గుర్రం వెంకటేశ్వర రావు, కొప్పల్లి సురేష్, కోనేరు చిన్న, శ్రీనివాసులు రెడ్డి, దారపనేని రాజేంద్రప్రసాద్, మిరియం సుబ్బరాయుడు, మట్లే రాహుల్ యాదవ్, యరశింగు రాయుడు కాకర్ల సాయి మిల్లు మహేష్ తదితరులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం అనంతరం కాకొల్లు నాగేశ్వరరావు, దారపనేని చంద్రశేఖర్ , ఎమ్మెల్యేలు కాకర్ల సురేష్, డాక్టర్, భాష్యం రామకృష్ణ లకు దృశ్యాలతో సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.

## కూటమి పాలనలో రాష్ట్రం ప్రగతి బాట -ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జులై 3 (వార్తప్రభ)**వైసిపి ఐదేళ్ల పాలనలో అధోగతి పాలైన రాష్ట్రం కూటమి పాలనతో తిరిగి ప్రగతి బాట పట్టిందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పేర్కొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో కాకాని నగర్ లో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని వార్డులోని విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ఏడాదికాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ. ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా నెలరోజుల పాటు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కూటమీ ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రజల మన్ననలను చూరగొందని అన్నారు. ఏడాది కాలములో కూటమీ ప్రభుత్వం పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్ ల పునరుద్ధరణ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం తదితర పథకాలను అమలు చేసిందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేదన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు కాకాని నగర్లో గుట్టమీద పర్యటించగా అక్కడ నివసిస్తున్న షేక్ వహీదా బేగం అనే వారి నివాసానికి వెళ్లగా వారు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ వారి ఇంట్లో ఉన్నటువంటి ఇద్దరు పిల్లలకి కూడా తల్లికి వందనం ఇవ్వడం జరిగిందని, రెండు గ్యాస్ సిలిండర్లకు కూడా డబ్బులు రావడం జరిగిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం చాలా మంచి ప్రభుత్వం అని వహీదా బేగం అన్నారు. అదేవిధంగా గుట్టమీద గత కొన్ని సంవత్సరాల నుండి మంచినీటి సమస్య ఉన్నదని అడగగా ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను వెంటనే పిలిపించి అంచనాలు తయారు చేసి పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది.అదేవిధంగా గుట్టకు నలుమూలలో ఉన్నటువంటి నాలుగు ఐరన్ ఫోర్స్ వల్ల ఇబ్బందిగా ఉంది అని అడగగా వెంటనే ఎలక్ట్రికల్ ఏ డి, ఏ ఈ ను పిలిపించి వాటి స్థానంలో సిమెంట్ పోల్స్ వేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్ సామినేని మనోహర్, నాయకులు బొల్లెపల్లి భోజరాజు, గునుగు భాస్కరరావు,చలసాని సత్యనారాయణ మాస్టారు, కారం శ్రీను, షేక్ మోసిన్, కళ్యాణం సూర్యప్రకాశ్, కంచరకుంట్ల సత్యనారాయణరెడ్డి, చలసాని నాని, కటికల శ్యామలక్,లాలీ మాస్టర్, వల్లపుదాసు తిరుపతిరావు, అన్నెపాక నాగయ్య, షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## పీ ఆర్ సీ కమిషనర్ ను వెంటనే నియమించాలి పెండింగ్ ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి- ఎస్.టి.యు



**జగ్గయ్యపేట జులై 3 (వార్తప్రభ)**రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్.టి.యు) సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ జగ్గయ్యపేట మండలం లోని షేర్ మహమ్మద్ పేట, గండ్రాయి,మల్కాపురం, అనుమంచిపల్లి,తక్కెళ్ళపాడు,బలుసుపాడు,గౌరవరం,పోచంపల్లి,బండిపాలెం గ్రామాల్లోని ప్రాథమిక,ఉన్నత పాఠశాలల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.టి.యు రాష్ట్ర కౌన్సిలర్ టి.వి.ఎల్.నరసింహారావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎం.శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే 12 వ పీ.ఆర్.సీ. కమిషనర్ ను నియమించి ఐ.ఆర్ ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న పీ,ఎఫ్ , ఏ .పీ.జీ.ఎల్.ఐ లోన్స్,సంపాదిత సెలవు,మెడికల్ బిల్లు ఆర్థిక బకాయిలు ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, ఉదయం ఫేషియల్ హాజరు గతంలో ప్రకటించిన విధంగా సరిగ్గా 9.00 గం.లు కాకుండా 10 ని.ల గ్రేస్ పీరియడ్ అమలు చేయాలని,యాప్ ల భారం తగ్గించి ఉపాధ్యాయులు బోధనపై దృష్టి పెట్టే విధంగా విధి విధానాలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కే.రాజేంద్ర, జె.వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కె.రామాంజనేయులు, బి.శ్రీనివాసరావు, సీ.హెచ్.శ్రీనివాసరావు, మండల కార్యదర్శి ఎల్.వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి రోజు యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము లో వస్త్రములు వేలం పాటలు



**జగ్గయ్యపేట జులై 3 (వార్తప్రభ)**మండలం, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము నందు తొలి ఏకాదశి పర్వదినము రోజు అనగా జులై 6 ఆదివారం ఉదయం 8.00 ల నుండి శ్రీ స్వామి వారి, అమ్మవార్ల వస్త్రములు బహిరంగ వేలము ద్వారా విక్రయించబడును. ఆసక్తి గలవారు వేలములో పాల్గొని పాట ముగిసిన వెంటనే పాడిన సొమ్ము చెల్లించి వస్త్రములు పొందగలరని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరాదత్తు మరియు కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలియజేసినారు.

## యోగాను ఒలంపిక్ క్రీడలలో చేర్చాలి.

*ఉయ్యూరు లో 19 న జిల్లా స్థాయి యోగ పోటీలు.*



**మచిలీపట్నం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యోగాను ఒలంపిక్ క్రీడల్లో చేర్చాలని ఏపీ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ కృష్ణా జిల్లా అధ్యక్షులు జి కృష్ణ కోరారు. గురువారం కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే యోగ ఆసియా క్రీడలలో చోటు చేసుకుందన్నారు. ఒలంపిక్ క్రీడల్లో చోటు చేసుకునేందుకు, ఏపీ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. ఏపీ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ పక్షాన ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురు క్రీడాకారులు పాల్గొన్నారు. ఆసియా క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు బి కే రాముడు, శిరీష, కావ్య శ్రీ బంగారు పథకాలు సాధించారన్నారు. జిల్లా స్థాయిలో ఈ నెల 19 న ఉయ్యూరు దత్త కల్యాణ మండపం నందు యోగ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విడివిడిగా పోటీల నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ బెనర్జీ , కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ముదిగొండ శాస్త్రి పాల్గొన్నారు.

## ఎరువుల డీలర్లతో ఏఓ హిమబిందు సమావేశం



**చేజర్ల జులై 03 (వార్తాప్రభ)** మండలం వ్యవసాయ అధికారి పి.హిమ బిందు ఎరువులు డీలర్లుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎంఏవో హిమబిందు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనది కనుక రైతులు కు నాణ్యత కలిగిన ఎరువులు పురుగు మందులు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మాత్రం అమ్మవలెను సూచించారు. ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలని తెలియపరిచారు.అలాగే నిబంధన అతిక్రమించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థుల్లో ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం




**మచిలీపట్నం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థి దశ లోనే ఆరోగ్యం పట్ల అవగాహనా కలిగి ఉండాలని మచిలీపట్నం మహిళా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ జూనియర్ బాలికల. కళాశాల లో వైద్య శాఖా మరియు దివ్య డైగనొస్టిక్ సెంటర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ .రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో 700 మంది విద్యార్థలకు బ్లడ్ గ్రూపింగ్, హెచ్బి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అధితి గా విచ్చేసిన శ్రీనివాసరావు మాట్లాడుతూ చదువుతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి అనీ, ఎవ్వరికైనా రక్తం అవసరమైనచో రక్తదానం కు సిద్ధం కావలి అని పిలుపునిచ్చారు. ఇంటర్మీడియట్ విద్యా శాఖ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో దాదాపు 30 మంది ఏఎన్ఎం లు, దివ్యా డైగ్నోస్టిక్ సిబ్బంది ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి లంకిశెట్టి హరిబాబు అధ్యాపకులు విజయశ్రీ, హిరణ్మయీ. జ్యోతి, సాజిదా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.


## హెూం అఫైర్స్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ తెన్నేటి

**న్యూఢిల్లీ,** గత రెండు రోజులుగా న్యూ ఢిల్లీ లో పార్లమెంట్ హెూమ్ ఎఫైర్ స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో "సైబర్ క్రైమ్ – పర్యవసానాలు, రక్షణ మరియు నివారణ" అనే అంశంపై ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్ట్మెంట్ , టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మినిస్ట్రీ, ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్, ఎక్స్టర్నల్ అఫైర్స్ మినిస్ట్రీ , కార్పొరేట్ అఫైర్స్ మినిస్ట్రీ,సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ , వంటి డిపార్ట్మెంట్స్ తీసుకోవాల్సిన చర్యలు గురించి సమీక్షించారు. ఈ సమావేశంలో తన ఆలోచనలు , సలహాలు లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ వివరించారు..



# విజయవాడ పాతబస్తీలోని వన్ టౌన్ పోలీసు స్టేషన్ ప్రాంగణానికి మహర్దశ

- కాలం చెల్లిన పురాతన పోలీసు క్వార్టర్స్ కూల్చివేత కి రంగం సిద్ధం
- ప్రాంగణంలో వున్న శ్రీ దుర్గాదేవి ఆలయం భద్రత ప్రశ్నర్ధకమా ?
- నగర పోలీసుల మనోభావాలు దెబ్బతినకుండా అభివృద్ధి జరిగేనా ?







**విజయవాడ పశ్చిమ జూలై 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుమారు వందేళ్ళ చరిత్ర కలిగిన విజయవాడ పాతబస్తీలో వున్న వన్ టౌన్ పోలీసు స్టేషన్ ప్రాంగణంలో ఆధునిక హంగులతో నూతన కట్టడాలు రూపు దిద్దుకోబోతున్నాయి. ఈ దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు. గురువారం ఉదయం ప్రముఖ ఆర్కిటెక్టు హర్ష పోలీసులు స్టేషన్ ప్రాంగణంలో ఉన్న పాడుపడిన పురాతన క్వార్టర్స్ పరిశీలించారు. వన్ టౌన్ సి ఐ గురు ప్రకాష్, సిబ్బంది హర్ష వెంట రాగా ఆయన ప్రతి బ్లాకును పరిశీలించారు.సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో వున్న కోట్లాది రూపాయల విలువైన ఈ స్థలానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం హయాంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక కట్టడాలు నిర్మాణం జరుగుతాయనే నమ్మకం పోలీసుల్లో,స్థానికుల్లో బీజం పడిందనే చెప్పొచ్చు. ఎందుకంటే ఇటీవలే విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాధ్ (చిన్ని),విజయవాడ నగర పోలీసు కమిషనర్ రాజశేఖర బాబు,ఏ డి సి పి గుణ్ణం రామకృష్ణ బృందం ఈ ప్రాంగణాన్ని పర్యవేక్షణ చేశారు. అప్పుడే అందరికి ఓ బలమైన నమ్మకం ఏర్పడింది.

ఐతే బెజవాడ కనకదుర్గమ్మ దేవస్థానానికి అతి దగ్గరగా ఉన్న ఈ ప్రాంతాన్ని రాష్ట్ర పోలీసు హౌజింగ్ బోర్డు నిత్యం కాసులు వర్షం కురిపించే విధంగా తయారు చెయ్యొచ్చు.

**ప్రాంగణం చుట్టూ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించోచ్చు** నలు వైపులా చదరంగా ఉన్న ఈ స్థలం చుట్టూ నలువైపులా రోడ్లు ఉన్నాయి. పైగా ఈ ప్రాంతమంతా అన్ని వ్యాపారాలకూ అనుకూలమైనదే.. ఆదాయం వనరులకు భాగ్యలక్ష్మి లాంటిదేఅందుకే చుట్టూ కమర్షియల్ కంప్లెక్స్ నిర్మించోచ్చు. మొత్తం సుమారు 9 బ్లాకుల పోలీసు క్వార్టర్స్ లో 92 కుటుంభాలు గతంలో నివాసం వుండేవారు. పోలీసులకు వేతన నిబంధనలు ప్రకారం ఈ క్వార్టర్స్ లో వుండే పోలీసు సిబ్బందికి హౌస్ రెంట్ ఆలెవెన్స్ (హెచ్ ఆర్ ఏ) ఇచ్చేవారు కాదు.తద్వారా ప్రభుత్వంకి ఆదా అయ్యేది. ప్రస్తుతం అవి నివాసయోగ్యం కానందున అక్కడ ఖాళీ చేసిన సిబ్బంది కి వేతనంతో పాటుగా హెచ్ ఆర్ ఏ జమవుతుంది.ఇప్పుడు కొత్త క్వార్టర్స్ నిర్మిస్తే హెచ్ ఆర్ ఏ ప్రభుత్వం కే మిగులుతుంది.

**ఆధునిక పోలీసు డార్మిటరీ నిర్మిస్తే ఎంతో ఉపయోగం**పోలీసు స్టేషన్ ప్రాంగణంలో నిర్మించిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయం చెక్కు చెదరకుండా ఆధునిక నిర్మాణాలు చేపట్టాలి. ఎందుకంటే ఆది నుంచీ అమ్మవారు పోలీసుల ఆడపడుచుగా భావించే ఆచారం వుంది. అందుకే దసరా ఉత్సవాలలో అమ్మవారి కి వన్ టౌన్ పోలీసుల పుట్టింటి పట్టుచీర ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. అందుకే అమ్మవారి ప్రతిరూప



పోలీసు స్టేషన్ ప్రాంగణంలో ప్రతిష్టించారు. ఈ ఆలయాన్ని ఆలాగే ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే ఆలయం వెనుకున్న నాలుగు బ్లాకుల స్థానంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అంతరాయం లేకుండా ధార్మిటరీ నిర్మించొచ్చు. దసరా ఉత్సవాలలో, కృష్ణా పుష్కరాలకు, భవానీ దీక్షలు విరమణ సందర్భంగా పొరుగు జిల్లాల నుండి బందోబస్తు కి వచ్చే పోలీసు ఉన్నతాధికారులకు, సిబ్బందికి షెల్టర్ జోన్ గా ఈ ప్రాంగణాన్ని రూపుదిదోచ్చు. అదే సమయంలో శాంతిభద్రతల విభాగం, ట్రాఫిక్ విభాగం ఏ సి పీ లు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రెండు కట్టడాలు ఒకప్పుడు ఎస్ ఐ ల క్వార్టర్స్. వాటిని కూడా రీ మోడల్ చేసి పశ్చిమ డివిజన్ డి సి పి,..ఏ డి సి పి,...ఏ సి పీ కార్యాలయాలు గా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారుల ముందు నోరు విప్పలేని కొందరు పోలీసుల అభిప్రాయం.విజయవాడలో బ్రిటిష్ కాలం నాడే మొట్టమొదటిగా నిర్మించిన పురాతన వన్ టౌన్ ఆధునిక కట్టడంతో ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొంది. అలాగే ఇక్కడ నిర్మించ బోయే నిర్మాణాలు కూడా ప్రత్యేక గుర్తింపు ఉండేలా రూపు దిద్దు కోవాలని పోలీసులు స్థానికులు కోరుతున్నారు.

## రహదారి గోతి సమస్యను పరిష్కరించిన తెదేపా

**ప్రజా సమస్య పై స్పందించిన టిడిపి నాయకులు**



**రెడ్డిగూడెం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రెడ్డిగూడెం మండలంకొత్త రెడ్డిగూడెం గ్రామంలో ఆర్ అండ్ బి రహదారి మధ్యలో ఏర్పడిన విపరీతమైన గొయ్యి, వర్షపు నీటితో నిండిపోయి చెరువును తలపించే స్థితికి చేరింది. ఈ కారణంగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయే పరిస్థితి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సమస్యను గమనించిన వెంటనే, స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వర రెడ్డి , ఇతర తెదేపా నాయకులతో కలిసి తక్షణమే స్పందించారు.సంబంధిత అధికారులతో సంప్రదించి, సమస్య ఉన్న ప్రదేశానికి యంత్రాలు పంపించి గొయ్యిని పూడ్చించి, రహదారిని మరమ్మతు చేయించే చర్యలు తీసుకున్నారు. 3 రోజులుగా ఎదురుచూస్తున్న ఈ పరిష్కారం గ్రామస్తుల్లో ఆనందాన్ని కలిగించింది."ప్రజల కష్టాన్ని చూస్తూ కూర్చోవడం మాకు నచ్చదు. వెంటనే స్పందించడం మా బాధ్యత" అని ముప్పిడి నాగేశ్వర రెడ్డి తెలిపారు.గ్రామస్తులు స్పందిస్తూ "వేగంగా స్పందించిన ఎమ్మెల్యే, తెదేపా నాయకులకు కృతజ్ఞతలు. నిజమైన సేవే ఇదే" అని అభినందించారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, ఉయ్యూరు సుబ్బారెడ్డి, చాట్ల చందా ఉయ్యూరు రామమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెంలో సుపరిపాలన తొలి అడుగు

**ఇంటింటి ప్రచారంలో రెడ్డిగూడెం తెదేపా**



**రెడ్డిగూడెం జూన్ 26 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు, తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమాన్ని ప్రారంభించింది.ఈ నేపథ్యంలో రెడ్డిగూడెంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వర రెడ్డి నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పాంప్లెట్లు పంచుతూ ప్రజలకు కూటమి పాలన ఫలితాలను వివరించారు.ప్రధానంగా వివరించిన పథకాలలో: తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా, ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు , యువతకు ఉద్యోగాలు, రైతు సంక్షేమం, ధాన్యం సేకరణ , అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, బీసీ, ఎస్సీ సంక్షేమం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పోలవరం, అమరావతి ప్రాజెక్టుల పునరుద్ధరణ ఉన్నాయి.ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున స్పందించగా, "ఇది నిజమైన ప్రజల పాలన" అంటూ అభినందించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు పైడమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, ఉయ్యూరు సుబ్బారెడ్డి,చాట్ల చందా తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకులకు ప్రామాణిక గ్రంథం 'ఏఐ'



**విజయవాడ పశ్చిమ, జూన్ 03:(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రస్తుత డిజిటల్ యుగంలో కృత్రిమ మేథ కి ఉన్న ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని కెబిఎన్ కళాశాల అధ్యాపకులు 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజన్స్' పేరుతో రచించిన పుస్తకం అధ్యాపకులకు, పరిశోధకులకు ప్రామాణిక గ్రంథంగా ఉపయోగిస్తుందని ప్రముఖ ప్రచురణకర్త, వి.జి.ఎస్. పబ్లిషర్స్ అధినేత శిరం రామారావు అన్నారు. కె.బి.ఎన్. పబ్లికేషన్స్ ప్రచురించిన 'ఏ.ఐ' పుస్తకావిష్కరణ కార్యక్రమం గురువారం కళాశాలలో జరిగింది. పుస్తకావిష్కరణ చేసిన రామారావు మాట్లాడుతూ డిగ్రీ, పి.జి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటివరకూ వారి సిలబస్ కు అనుగుణంగా అధ్యయనం గ్రంథం రాలేదని, ప్రస్తుత పుస్తకం ఆ కొరత తీరుస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ ఈ పుస్తకం ఆధునిక ఏఐ సిద్ధాంతాలు, మిషన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, న్యూరల్ నెట్వర్క్లు వంటి ముఖ్య అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా సమగ్రంగా వివరిస్తుందన్నారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ అధ్యాపకుల్లో రచన, పరిశోధన నైపుణ్యాలు పెంచేదిశగా తమ కళాశాల అధ్యాపకులను ప్రోత్సహిస్తూ, పుస్తక ప్రచురణ చేస్తున్నట్లు చెప్పారు. కళాశాల వైస్ ప్రెసిడెంట్ చిట్టూరి నాగేంద్ర, రీసెర్చ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కె.కిరణ్ కుమార్, డాక్టర్ సాయికృష్ణ పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా చేయడం మన ప్రధాన లక్ష్యం

**-ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



**జగ్గయ్యపేట జులై 3 (వార్తప్రభ)**స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలో మున్సిపల్ ఆఫీసు నందు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అధ్యక్షతన నియోజకవర్గ అభివృద్ధి కోసం సెక్టార్ వారీగా స్థూల ఆదాయాన్ని పెంచే విధానాలపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మండల స్థాయి, నియోజకవర్గస్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా చేయడం మన ప్రధాన లక్ష్యం. అగ్రికల్చర్, హార్టికల్చర్, యానిమల్ హస్బెండరీ, ఫిషరీస్ వంటి వ్యవసాయ ఆధారిత రంగాల అభివృద్ధి ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని.పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్ అండ్ బి విభాగాలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి పెట్టాలన్నారు.రెవెన్యూ, ఉపాధి హామీ, వెలుగు, హౌసింగ్ శాఖల అధికారులు సామాజిక-ఆర్థిక సమీకరణం కలిగించే విధంగా పథకాలను అమలు చేయాలి. విద్య, వైద్య, ఆరోగ్య విభాగాలు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి నిరంతర విద్యుత్ సరఫరా నిర్ధారించాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలను సాధించేందుకు ప్రతి శాఖ సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే అన్నారు. అన్ని అధికారులు సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలు సూచించేలా పథకరూపకల్పన చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఉమామహేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు , ఎంపీడీవో నితిన్ , ఎమ్మార్వో మనోహర్ , ఎకాడమీషియన్ కుసుమ కుమారి, పెనుగంచిప్రోలు ఎండిఓ శ్రీను మరియు స్వర్ణాంధ్ర విజన్ 2047 టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి మున్సిపల్ ఛైర్మన్ల కాన్ఫరెన్సులో పాల్గొన్న జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



**జగ్గయ్యపేట జులై 3 (వార్తప్రభ)** మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర , హర్యానా రాష్ట్రం, మానేసర్ లో జూలై 3 మరియు 4 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించబడుతున్న సాంవిధానిక ప్రజాస్వామ్యాన్ని మరియు జాతీయ నిర్మాణాన్ని బలపరిచే అంశంలో మున్సిపల్ సంస్థల పాత్ర అనే ప్రధాన ఇతివృత్తంతో జరిగిన మున్సిపల్ ఛైర్మన్ల మొదటి జాతీయ స్థాయి కాన్ఫరెన్సులో పాల్గొన్నారు.ఈ చారిత్రక సమావేశాన్ని లోక్ సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా శుభారంభం చేశారు.హర్యానా రాష్ట్ర ముఖ్యమంత్రి నయబ్ సింగ్ సైని , దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి హాజరైన మున్సిపల్ నేతలను ఆహ్వానిస్తూ, సమగ్ర అభివృద్ధి సాధనలో నగర పాలన కీలకం అని మరియు స్థానిక సంస్థలను బలోపేతం చేయడమే హర్యానా ప్రభుత్వ లక్ష్యం అని పునరుద్ఘాటించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి వచ్చిన మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపల్ కౌన్సిళ్లు, పట్టణ కమిటీల ప్రతినిధులతో ఈ సమావేశం నగరాభివృద్ధిపై వ్యూహాత్మక చర్చలకు వేదికగా నిలిచింది.నగర స్థానిక సంస్థలు ప్రజలకు అత్యంత సమీపంగా ఉండే పాలనా యంత్రాంగాలు. వీటిని బలోపేతం చేయడం వల్లే పారదర్శకత, బాధ్యతాయుతత మరియు సమర్థవంతమైన పాలన సాధ్యం అవుతుంది అని స్పీకర్ శ్రీ ఓం బిర్లా తన కీలక ప్రసంగంలో పేర్కొన్నారు.మున్సిపాలిటీలను నవీనత, సమవేశత మరియు స్థిరత్వానికి కేంద్రబిందువులుగా తీర్చిదిద్దాలి అని ఆయన సూచించారు.ఈ సమావేశంలో, జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కి 21వ శతాబ్ద భారత నిర్మాణంలో మున్సిపల్ సంస్థల పాత్ర %-% వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో వాటి సహకారం అనే అంశంపై చర్చించేందుకు ప్రత్యేక అవకాశాన్ని కల్పించారు.ఈ సందర్భంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ఛైర్మన్ రాఘవేంద్ర అన్నారు జగ్గయ్యపేట మున్సిపాలిటీలో శానిటేషన్, పచ్చదనం, మున్సిపల్ ఓపెన్ స్పేస్‌ల వినియోగం, మురుగునీటి నిర్వహణ, డిజిటల్ సేవల అందుబాటులోపరచడం, యువతకు ప్రోత్సాహం వంటి అనేక ప్రజా ఉపయోగకర కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు.అలాగే, స్థానిక సంస్థలు ప్రజలతో నేరుగా మమేకమై పనిచేసే వికాస యంత్రాలుగా మారాలి. ప్రజల భాగస్వామ్యం ఉండగానే అభివృద్ధి శాశ్వతంగా నిలుస్తుంది అని తెలిపారు.ఈ కాన్ఫరెన్సు జూలై 4 న కూడా కొనసాగనుంది. నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమం, సాంకేతికత, సమగ్ర పాలన వంటి అంశాలపై మున్సిపల్ నేతల మధ్య మరిన్ని చర్చలు జరగనున్నాయి.

## భక్తిశ్రద్ధలతో మొహరం

**పీర్లతో నిప్పుల గుండాలు తొక్కిన ముస్లింలు**



**ఇబ్రహీంపట్నం, జూలై 03(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో మొహరం 7 వ రోజు సందర్భంగా భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకున్నారు ముస్లిం సోదరులు. పీర్ల పంజాల వద్ద పీర్లను వివిధ రకాల పూలతో అలంకరించారు. అనంతరం భక్తిపారవశంతో నిప్పుల గుండాలను తొక్కారు. కొండపల్లిలో హజ్రత్ బోద్లేసావలి దర్గా ఉరుసు మహోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా. పానకం, ప్రసాదం భక్తులకు అందజేశారు. కొండపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గల అజీంఖా పంజా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## శక్తి సదన్ హెూం ను సందర్శించిన మహిళా కమిషన్ ఛైర్పర్సన్ రాయపాటి శైలజ



**హనుమాన్ జంక్షన్, జూలై 3(వార్తాప్రభ)**శక్తి సదన్, హెూం లలో ఉండే అనాథలను గత ప్రభుత్వం నిర్లక్షం చేసిందని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. గురువారం ఉదయం హనుమాన్ జంక్షన్ లోని శక్తి సదన్ ప్రజ్వల హెూం ను ఆమె సందర్శించారు. రాష్ట్రంలో శక్తి సదన్ వంటి హెూం లకు అందవలసిన రెండు సంవత్సరాలు బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిందన్నారు. అబాగ్యులైన మహిళలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్కిల్ డెవలప్మెంట్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఇటువంటి వారికి సేవలందిస్తున్న ప్రజ్వల హెూం సిబ్బందిని శైలజ అభినందించారు. హెూం లో పెట్టే భోజనాన్ని రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే హెూం లో ఉన్న అనాథ పిల్లల్ని ప్రేమ ను అందించారు.ఈ కార్యక్రమంలో ఫార్మర్ ఛైర్పర్సన్ మరీదు మాధవీ లత, హెూం సిస్టర్ పతిమా రాణి, నూజివీడు సి డి పి ఓ పి. విజయకుమారి, ఏలూరు పి. డి, కార్యాలయ ఇఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా మహిళా కమిషన్ ఛైర్పర్సన్ శైలజ హనుమాన్ జంక్షన్ లోని ప్రసిద్ధ అభయాంజనేయ స్వామి దేవస్థానం లో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ సాంప్రదాయం ప్రకారం సన్మానించి స్వామి వారి ఫోటోను అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు వేమూరి శ్రీనివాసరావు, వడ్డి వాసవి, మట్టా శ్రీనివాసరావు,జన సేన నాయకులు గరికపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపిన శ్రీ కామాక్షి స్వర్ణకార సంక్షేమ సంఘం స్వర్ణకారులు..



**విజయవాడ పశ్చిమ జూలై 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వన్ టౌన్ లోని శ్రీ కామాక్షి స్వర్ణకార సంక్షేమ సంఘం స్వర్ణకారులు ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపారు .ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సుజనా ఫౌండేషన్ ద్వారా తమ నాలుగు అంతస్తుల భవనానికి రూ 10 లక్షలతో లిఫ్టు ఏర్పాటు చేసినందుకుగాను ఆ సంఘం అధ్యక్షుడు కేసనం భావన్నారాయణ ఆధ్వర్యంలో భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలపత్రికా ముఖంగా స్వర్ణకారులు కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 8000 మంది స్వర్ణకారులు గల స్వర్ణకార సంఘం భవనానికి లిఫ్టు లేకపోవడంతో ఎన్నికల సమయంలో సుజనా చౌదరి కు తమ ఇబ్బందులు తెలియజేశామన్నారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా లిఫ్టు ఏర్పాటు చేస్తానని సుజనా హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని అన్నారు ఈ ఏడాది జనవరిలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ లిఫ్టు కు శంకుస్థాపన చేశారన్నారు.స్వర్ణకారులు అందరి తరపున శ్రీ కామాక్షి స్వర్ణకార సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసనం భావన్నారాయణ ఆయన బృందం కృతజ్ఞతలు తెలిపారుత్వరలో ఎమ్మెల్యే సుజనా చేతుల మీదుగా లిఫ్టు ని ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మందరపు పోతులూరి ఆచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ టీ భాస్కర్, వర్కింగ్ కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి , కోశాధికారి సలీం, ఉపాధ్యక్షులు ముంత శ్రీను, భద్రం, నరసింహారావు, గోల్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ భోజనం పథకం తనిఖీ చేసిన ఎంపీడీవో.



**ఆగిరిపల్లి, జూలై 03,( వార్తా ప్రభ ):** ఏలూరు జిల్లా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆగిరిపల్లిలో డొక్కా సీతమ్మ భోజన పథకం ఎంపీడీవో భార్గవి గురువారం అకస్మాత్తుగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ డొక్కా సీతమ్మ భోజనం పథకం మెనూ ప్రకారం, విద్యార్థులను భోజనము, బాగున్నాయ లేవా అని,అడిగి తెలుసుకున్నారు. భోజనము విద్యార్థులకు సంతృప్తిగా ఉందని, విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థులతో పాటు ఎంపీడీవో ఎం.ఈ.ఓ ఆనంద్ కుమార్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంట చేసేవారికి సూచనలు తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో భోజనం చేయాలని, వంట చేసేవారు విద్యార్థులు ఎక్కువ మంది విద్యార్థులు భోజనం ఇష్టపడేలా భోజనం తయారు చేయాలని సందర్భంగా తెలియజేశారు.

# అంతా...డొల్లే

● జి.కొండూరు బిసి హాస్టల్ భవనం మరమ్మత్తుల పనుల్లో నాణ్యత డొల్ల ● వెల్ఫేర్ నిధులు రూ. 12.23 లక్షల ఎస్టిమేట్ తో చేపట్టిన మరమ్మత్తులు ● అత్తెసర పనులేనంటున్న స్థానికులు ● పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు





కుంగిన స్లాబు





శిధిలమై పాకుడు పట్టి ఉన్న భవనం వెనుక భాగం



మరమ్మత్తులు చేసినచోట చెమ్మ దిగిన దృశ్యం

**జి.కొండూరు,జూలై 3 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం జి.కొండూరు గ్రామంలోని బిసి వసతి గృహం భవనానికి ఇటీవల చేపట్టిన మరమ్మత్తుల పనుల్లో డొల్లతనం బయటపడుతోంది. నాణ్యత విషయంలో సోషల్ వెల్ఫేర్ అధికారులు, కాంట్రాక్టర్ శ్రద్ధ పెట్టలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.భవనానికి ఎక్కడైతే మరమ్మత్తులు చేశారో ఆ ప్రాంతం చిన్నపాటి చినుకులకే చెమ్మ వస్తోంది.బిసి హాస్టల్ భవనానికి బయట, లోపల గోడలు పగుళ్ళు వచ్చాయి.స్లాబు పైపెచ్చులు ఊడిపోయాయి.భవనం శిధిలావస్థకు చేరడంతో ఈ భవనానికి మరమ్మత్తులు చేపట్టేందుకు ప్రభుత్వం సోషల్ వెల్ఫేర్ నుంచి రూ. 12.23 లక్షల నిధులు మంజూరు చేసింది.పనులుదక్కించుకున్న గుత్తేదారు భవనానికి లోపల భాగంలో మరమ్మత్తు లు చేపట్టారు.స్లాబుకు లోపల వైపు పెచ్చులు ఊడిన చోట,గోడలకు పగుళ్లు వచ్చిన చోట మరమ్మత్తులు చేశారు.అయినా ఫలితంలేదు. ఎక్కడైతే మరమ్మత్తులు చేశారో ఆ ప్రాంతం చిన్నపాటి చినుకులకే చెమ్మ వస్తోంది.పగుళ్లు ఉన్న చోట గోడలకు సిమెంటు పూసినా ఉపయోగం లేదు.పగుళ్లు కనిపిస్తునే ఉన్నాయి.సున్నం ఒక కోటింగ్ వేశారు. అదికూడా సరిగ్గా వేయలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.దోమలు రాకుండా కిటికీలకు ఏర్పాటు చేసిన మెస్ లు కూడా క్వాలిటీ లేవని చెబుతున్నారు.హాస్టల్ ముఖద్వారం లోపల టైల్స్ పరిచారు. విద్యార్థులు స్నానాలు చేయడాని కి, బట్టలు ఉతుక్కోవడానికి బాత్రూం అవసరాల కు సరిపడా వాటర్ సరఫరా చేయాల్సి ఉండగా మరమ్మత్తులలో భాగంగా గుత్తేదారు చాలీచాలని ప్లాస్టిక్ వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశారు.ఇలా నాణ్యత లేని పనులు చేసి ప్రజాధనాన్ని వృధా చేస్తారా? అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ హాస్టల్ లో సుమారు 30మంది విద్యార్థులు ఉన్నారు.భవనం బయటి గోడలు నేర్లిచ్చి పాకుడు పట్టి ఉన్నాయి.శిధిలమైన పాత టాయిలెట్స్ ను అలాగే వదిలేశారు.అసలే వసతి గృహం పులివాగుకు ఆనుకొని ఉండటంతో వాడకుండా వదిలేసిన డోర్లులేని టాయిలెట్స్ లోపలికి దోమలు, క్రిమి కీటకాలు, పాములు చేరే అవకాశం ఉంది.భవనం ఉన్న కాంక్రీట్ వాటర్ ట్యాంక్ పూర్తిగా శిధిలమయ్యింది.భవనం పై స్లాబు కుంగిపోయి వర్షపు నీరు రోజుల తరబడి నిల్వ ఉంటున్నాయి.డార్మెంటరీ హాలు పూర్తిగా శిధిలమయ్యింది.స్లాబు పెచ్చులు ఊడిపోయి ఇనుప రాడ్లు బయటపడ్డాయి.స్లాబు కుంగిపోవడంతో భవనంపై రోజుల తరబడి వర్షపు నీళ్లు నిల్వ ఉంటున్నాయి.ఈ నీటిలో దోమలు సంతతి పెరిగే అవకాశం ఉంది.దీనివల్ల విద్యార్థులు జ్వరాల బారిన పడే అవకాశం లేకపోలేదు.ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నత అధికారులు స్పందించి బిసి హాస్టల్ భవనానికి నాణ్యమైన మరమ్మత్తులు చేపట్టాలని, హాస్టల్ వెనుక భాగంలో ఉన్న పాత టాయిలెట్స్ కు కూడా మరమ్మత్తులు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రు లు కోరుతున్నారు.

**వివరణ:** భవనం మరమ్మత్తుల పనుల నాణ్యతపై సోషల్ వెల్ఫేర్ ఈఈ రాయన్న ను వివరణ కోరగా త్వరలో హాస్టల్ ను సందర్శించి మరమ్మత్తు పనులు పరిశీలిస్తానని తెలియజేశారు.

# కొత్త చట్టాలు ప్రజల విశ్వాసాన్ని పెంపొందిస్తాయి

**విజయవాడ,జూలై 3 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్ణయాత్మక నాయకత్వం మరియు కేంద్ర హోంమంత్రి మరియు సహకార మంత్రి అమిత్ షా దూరదృష్టి ఫలితంగా, భారతదేశ నేర న్యాయ వ్యవస్థలో ఒక చారిత్రాత్మక మార్పు సాధ్య మైంది. మొదటిసారిగా, స్వతంత్ర భారతదేశం యొక్క విలువలు మరియు అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పౌరులకు న్యాయం యొక్క హామీని ఇవ్వడమే కాకుండా, కాలపరిమితి మరియు పారద ర్శక పద్ధతిలో దానిని అందుబాటులోకి తెచ్చే చట్టపర మైన నిర్మాణం తయారు చేయబడింది. 'న్యాయ వ్యవస్థపై నమ్మకానికి స్వర్ణ సంవత్సరం' అనే కార్యక్ర మాన్ని ఉద్దేశించి కేంద్ర హోం వ్యవహారాలు మరియు సహకార మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, 1860 నుండి భారతదేశంలో అమలులో ఉన్న క్రిమినల్ చట్టాలు, ఐపిసి (ఇండియన్ పీనల్ కోడ్), సిఆర్‌పిసి (క్రిమినల్ ప్రొసీజర్ కోడ్) మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌లను బ్రిటిష్ పార్లమెంట్ రూపొందించిందని నొక్కి చెప్పారు. పౌరులకు న్యాయం అందించడం కాదు, వలస పాలనను కొనసాగించడం మరియు బ్రిటిష్ పాలకుల ఆస్తి మరియు అధికారాన్ని రక్షించడం వారి లక్ష్యం. ఈ చట్టాల స్ఫూర్తి న్యాయం కాదు, పాలన మరియు అణచివేత. దశాబ్దాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ వలస చట్టాలను నిలుపుకోవడమే కాకుండా వాటిని మార్చడానికి కూడా ప్రయత్నించ లేదు. కానీ ఇప్పుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, దేశం మొదటిసారిగా, స్వతంత్ర భారతదేశం యొక్క విలువలు మరియు అవసరా లను దృష్టిలో ఉంచుకుని ప్రజల భద్రత కోసం కొత్త చట్టాలను రూపొందించింది. కొత్త క్రిమినల్ చట్టాలు, భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య అధినియం మరియు భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతదేశంలోని ప్రతి పౌరుడు సమానమని మరియు వారి జీవితం, ఆస్తి, గౌరవం మరియు రాజ్యాంగబద్ధంగా అందించబడిన హక్కులు అత్యున్నతమైనవని భావనపై ఆధారపడి ఉన్నాయి. ఈ కొత్త చట్టాల లక్ష్యం పౌరులకు న్యాయం అందిం చడం, శిక్షించడం మాత్రమే కాదు - వ్యవస్థీకృత నేరం నిర్వచించబడింది మరియు కఠినమైన శిక్షకు నిబంధనలు చేయబడ్డాయి. ఇప్పుడు బాధితుడికి నిందితుడి కంటే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఇది "ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం వల్ల ఏమీ జరగదు" అనే ప్రజా భావనను తొలగిస్తుంది మరియు దానిని





"ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం వల్ల తక్షణ న్యాయం లభిస్తుంది" అనే నమ్మకంతో భర్తీ చేస్తుంది. మోడీ ప్రభుత్వ నాయకత్వంలో రూపొందించిన ఈ కొత్త చట్టాలను అమలు చేస్తున్నప్పుడు, సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించారు. కేసు ప్రాసెసింగ్ వేగంగా మరియు మరింత ఖచ్చితమైనదిగా ఉండేలా చూసుకోవడానికి డిజిటల్ ఫోరెన్సిక్స్, వీడియో కాన్ఫరెన్సింగ్, ఎలక్ట్రానిక్ ఆధారాల గుర్తింపు మరియు రియల్-టైమ్ అప్‌డేట్‌లు వంటి చర్యలు చేర్చబ డ్డాయి. ఇప్పుడు, పోలీసు దర్యాప్తులకు పరిమిత సమయం, తప్పనిసరి ఫోరెన్సిక్ ఆధారాలు మరియు కేసు ట్రాకింగ్ వ్యవస్థ చట్టంలో భాగమయ్యాయి. సామాన్యుడు ఇకపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లడానికి భయపడడు. బదులుగా, అతను అక్కడికి వెళ్లి స్వేచ్ఛగా మాట్లాడతాడు మరియు అతనికి న్యాయం లభిస్తుందనే నమ్మకం ఉంటుంది. భారత చట్టంలో ఈ మార్పు దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది, ఇక్కడ పౌరులకు సకాలంలో న్యాయం, సమానత్వం మరియు గౌరవం లభిస్తుంది. ఈ కొత్త చట్టాల మొదటి సంవత్సరం విజయం భారతదేశ నేర న్యాయ వ్యవస్థ ఇప్పుడు కొత్త యుగం వైపు పయనిస్తోందనడానికి సానుకూల సూచన - ఈ యుగం లో ప్రజలు ఆలస్యం లేకుండా న్యాయం అందుతుందని దృఢంగా నమ్ముతారు. ఈ కొత్త చట్టా లు పూర్తిగా అమలు చేయబడిన తర్వాత, అంతులేని వాయిదాల చక్రం ముగుస్తుంది మరియు ఎఫ్ఐఆర్ దాఖలు చేసినప్పటి నుండి కేవలం మూడు సంవత్సరాలలో న్యాయం అందించబడుతుంది.

# ఈ ఏడాది నుంచి గేర్ మారుస్తున్నాం..

● సంక్షేమంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం ● పట్టణంలోని 1, 36 వార్డుల్లో సుపరిపాలనకు తొలి అడుగు

ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించిన ఎమ్మెల్యే రాము..





**గుడివాడ,జూలై 3 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాక పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఈ ఏడాది నుండి గేర్ మారుస్తున్నామని సంక్షేమంతో పాటుగా అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తామని ఆయన పేర్కొన్నారు. స్థానిక 1, 36 వార్డుల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ముందుగా ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మరియు పార్టీ నేతలతో కలిసి నాగవరప్పాడు సెంటర్లోని స్వర్గీయ అన్న ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము సుపరిపాలనకు తొలి అడుగు సందర్భంగా స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన విజయోత్సవ కేక్ కట్ చేశారు. ప్రతి ఒక్కరితో మమేకమవుతూ, ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే రాము, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన తల్లికి వందనం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి అంశాలను, రాబోవు రోజుల్లో చెయ్యబోయే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే రాము ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు తెలిపిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. 2019లో ఒక అవకాశం పేరుతో జగన్ను సీఎం చేస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఏడాది కూటమి పాలనలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, ఆరు లక్షల మందికి ఉద్యోగాలొచ్చే అవకాశం ఉందనీ పేర్కొన్నారు. ఏడాది పాలన సంతృప్తిగా ముగిసిందనీ, ఈ ఏడాది నుంచే గేర్ మారుస్తాం' అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబశివరావు, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ జోన్స్ దయానంద్, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, పార్టీ నాయకులు కడియాల గణేష్, ఆదినారాయణ, పోలసి ఉమా, ఇమ్మానియేల్, యార్లగడ్డ సుధారాణి, జబీన్.. **1వ వార్డు టిడిపి నాయకులు** వసంతవాడ దుర్గారావు, దాసు శ్యాంప్రసాద్, వసంతవాడ కృష్ణ, పెదపూడి దుర్గారావు, కంచర్ల చంటి, దాసు అన్వేష్, దాసు ఏసుబాబు, యలవర్తి లక్షణ.. **36వ వార్డు నాయకులు** కొలుసు సతీష్, దాసరి సురేష్, గురుపత్తి హనుమంతు నరేంద్ర, గుండు మెల్ల రాఘవేంద్రరావు, మెరుగు మాల బ్రహ్మయ్య, గొర్ల శ్రీలక్ష్మి, జొన్నలగడ్డ రామలక్ష్మి, పెద్ద బోయిన వెంకటేశ్వరరావు, పెద్ద సంఖ్యలో పట్టణ పరిధిలోని టిడిపి నాయకులు, తెలుగు యువత, తెలుగు మహిళ, పార్టీ అనుబంధం విభాగాల నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే రాముతో కలిసి పాల్గొన్నారు.

# గడప గడపకు ప్రభుత్వ ఖ్యాతి చేరావేయాలి

**-ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య)**



**పెనుగంచిప్రోలు,జూలై 3 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మున్నేటి ఒడ్డున ఉన్న జి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు బుధవారం రాత్రి పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతా రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు గడప గడప కు అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరకాలం అవుతుంది. ఈ సంవత్సరం లో కూటమి ప్రభుత్వం ప్రజల కు ఇచ్చిన సంక్షేమ పథకాల పై గడప గడప కు టీ డి పీ, బిజెపి, జనసేన. పార్టీ ల కార్యకర్తలు వెళ్లి మనం ఇచ్చిన సంక్షేమ పథకాలు, పిన్షన్, 3వేలు దాని 4వేలు ఇస్తున్నాము, ఉచితంగా సంవత్సరం కు 3 గ్యాస్ బండలు, తల్లికి వందనం ఒక కుంబం లో ఎంత మంది పిల్లలు చదువు కుంటున్నా ప్రతి ఒకరికి 13 వేలు. ఇచ్చామన్నారు. మహిళ లకు ఉచిత బస్సు ఆగస్టు 15 తేదీన ప్రారంభించు తున్నామని, విదేశీ చదువు ల కోసం డాక్టర్. బి ఆర్. అంబెడ్కర్ పేరు తో ఉన్న దాని మళ్ళీ కొనసాగిస్తా మన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రజల సంక్షేమ పథకాలు గురించి గడప గడప కు వెళ్లి ప్రభుత్వ ఖ్యాతి చేరవేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ లు ఏలూరి గోపాలరావు, పొన్నం బాలాజీ, పెనుగంచిప్రోలు గ్రామ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు,చుంచు, రమేష్ బాబు, దిశా కమిటీ సభ్యులు మన్నే కళావతి, నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, క్లస్టర్ రమేష్ మరియు వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు బూత్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వీరవల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**హనుమాన్ జంక్షన్,జూలై 3 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలతో గ్రామ గ్రామాన మొదలుపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఈరోజు వీరవల్లి గ్రామంలో ప్రారంభించారు. గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు ఇంటి, ఇంటికి వెళ్లి వారికి ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయో లేదో ఆరా తీసి, ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన ప్రతి ఒక్క మంచి కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేసి, ప్రభుత్వం సంక్షేమం , అభివృద్ధితో సమతోకంతో పరిపాలన కొనసాగిస్తుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్రతెలుగు రైతు ప్రధాన కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, ఎంపీటీసీ అమృతపల్లి సూర్యనారాయణ ,కలపాల వెంకట శివ నాగ ప్రసాద్,ఉప సర్పంచ్ అజయ్ లంక , యూఏఈ 196 అధ్యక్షుడు వడ్లపూడి రమేష్ , మాజీ సర్పంచ్ పిల్లా రామారావు , బూత్ ఇంచార్జిలు ఈలప్రోలు నళినికాంత్, ధర్మవరపు వెంకట్రావు,మండాది రవీంద్ర, కలపాల శ్రీధర్, రాయి మల్లికార్జున ,బుగ్గ శివ, గోళ్ల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టిసీమ నుండి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు విడుదల చేసిన జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు



**హనుమాన్ జంక్షన్,జూలై 3 (వార్తాప్రభ) :** గోదావరికి వరదలు వచ్చిన నేపథ్యంలో ఈరోజు మధ్యాహ్నం పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు శాస్త్రయుక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పంపులను స్విచ్ ఆన్ చేసి గోదావరి జలాలను కృష్ణా డెల్టా కు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు రాష్ట్ర సాగునీటి సంఘాల సారథులు, సాగునీటి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు యార్లగడ్డ రవిబాబు, చలసాని శ్రీధర్ తదితరులు పాల్గొని సకాలంలో కృష్ణా డెల్టా కు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రెండవ సారి జూలై 3 నే గోదావరి జలాలను అందించినందుకు జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడును దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు.

# శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి మరియు మహాలక్ష్మి అమ్మవారి కీ సారె సమర్పించిన మహిళలు...





**పెనుగంచిప్రోలు,జూలై 3 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామం లోనీ ముత్తైదువులు, మహిళా భక్తులు గ్రామంలోని నరసింహ స్వామికి, మహాలక్ష్మి అమ్మ వారికి ఆషాఢ మాసం సారె సమర్పించారు. పడమర బజారు జమ్మి శెట్టు సెంటర్ వద్ద ఉన్న రామాలయం వద్ద నుండి మహిళా భక్తులు మేళా తాళాలు మంగళ్ళ వాద్యాలతో ఊరేగింపు గా నరసింహా స్వామి ఆలయం వరకు నడుచు కుంటూ సారెను ఊరేగింపు గా తీసుకువచ్చి అత్యంత భక్తశ్రద్ధలతో సమర్పించారు.వారికి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దర్శనం కలిపించి వేద ఆశీర్వచనం చేసి అందరికీ తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది.,ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు గ్రామ మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# మురుగునీటిలో ఉన్న కుళాయి కనెక్షన్లకు

● పైపులైను అంచనాలతో నివేదికలు ఇవ్వండి.. ● 20వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమీషనర్ మనోహర్..





**గుడివాడ,జూలై 3 (వార్తాప్రభ) :** గురువారం మున్సిపల్ కమీషనర్ ఎస్ మనోహర్ 20వ వార్డును తనిఖీచేయుట జరిగినది. ఇందులో భాగంగా కమీషనర్ ఆర్టీసీ కాలనీలో రోడ్డుమీద వాటర్ నిలిచిపోకుండా డ్రైన్ లోకి వెళ్ళేటట్టు చేయాలని, ఆర్టీసీ కాలనీలో డ్రైనేజీ కనిపించకుండా రోడ్ల పక్కన పెరిగిపోయిన పొదలను తొలగించాలని అలాగే చౌదరి పేట రోడ్లమీద పెరిగిపోయిన మట్టిని తొలగించాలని మరియు బ్యాంక్ కాలనీ నుంచి వచ్చే డ్రైన్ ని ప్రధాన డ్రైన్‌కు కలిసే విధంగా నేషనల్ హైవే వారితో మాట్లాడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.

**ఆటోనగర్ వారికి త్రాగునీరు అందే విధంగా ఇంటర్ కనెక్షన్ చేయాలి..** అమృత్ పథకం క్రింద ఇచ్చిన మంచినీటి పైపులైన్లు మురుగునీటి కాలువల నందు ఉండటం వార్డు పర్యవేక్షణలో ఎగ్జిక్యూటివ్ అధికారి గుర్తించిన క్రమంలో అన్ని వార్డులతో ఏదేని గృహముల యొక్క మంచినీటి కుళాయి పైపులు మురుగునీటి కాలువలో ఉన్నవి / లేనిది ప్రతి కనెక్షన్ను పర్యవేక్షించి, ఉన్న యెడల మురుగునీటి కాలువలో నుండి తీసి మురుగునీరు తాకకుండా ఉండేలాగున చర్యలు గైకొనవలసినదిగా పేర్కొన్నారు. ఈ విధముగా ఉన్న వీధులలోని కుళాయి కనెక్షన్లను గుర్తించి, దానికి పైపులైను అంచనాతో నివేదిక ఇవ్వవలసినదిగా కమీషనరు కోరారు. పై విషయములపై మున్సిపల్ కమిషనర్ వారు కౌన్సిల్ హాల్ నందు మున్సిపల్ ఇంజనీర్, డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు అమెనిటీ సెక్రటేరిలకు మీటింగ్ నిర్వహించి 7 రోజులలో కాలువలో ఉన్న హెచ్.యస్.సి. పైపులైన్లు నిర్మూలించుటకు చర్యలు తీసుకొని మరియు 2 రోజులలో సర్వే నివేదికను అందజేయాలని ఆదేశించారు.

## భారతదేశ ఖో ఖో సంఘ కార్యనిర్వాహక సభ్యునిగా మడకా ప్రసాద్ ఎన్నిక..




**గుడివాడ,జూలై 3 (వార్తాప్రభ) :** ఈనెల 2వ తేదీన న్యూఢిల్లీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన అఖిల భారత ఖో ఖో సంఘ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ నుండి గుడివాడకు చెందిన ఖో ఖో క్రీడాభివృద్ధికి ఎంతగానో పాటుపడి ఎందరో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు తయారు చేసిన అంతర్జాతీయ ఖో ఖో న్యాయ నిర్ణీత విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు మడకా ప్రసాద్‌ని భారతదేశంలోని వివిధ రాష్ట్రాల ఖో ఖో సంఘ అధ్యక్ష కార్యదర్శులు భారతదేశ ఖో ఖో సంఘ కార్యనిర్వాహక సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భారతదేశ ఖో ఖో సంఘ కార్య నిర్వాహక సభ్యులుగా మడకా 2025 నుండి 2029 వ సంవత్సరం వరకు పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఖోఖో సంఘ అధ్యక్ష కార్యదర్శులు టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్, ఎం. సీతారామిరెడ్డి, కృష్ణా జిల్లా సంఘ చైర్మన్ మరియు అధ్యక్షులు యలవర్తి శ్రీనివాస రావు మరియు మద్దినేని సత్యప్రసాద్ అలాగే ఆంధ్రప్రదేశ్లో వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు మరియు గుడివాడ పట్టణ ఉపాధ్యాయ మిత్రులు, పట్టణ ప్రముఖులు అభినందించినారు.

# ధరలు ఫుల్ అనుమతులు నిల్




**విస్సన్నపేట,జూలై 3 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో రియల్ ఎస్టేట్ దారుల హవా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోందని ఉందని సర్వత్రా అనుకుంటున్నారు. 20 16 సంవత్సరము నుండి గ్రామపంచాయతీ పరిధిలో వెంచర్లకు సంబంధించి ఏడు దరఖాస్తులు అనుమతులకు పంపగా ఒకే ఒక దరఖాస్తు నిబంధనల ప్రకారం ఉన్నట్లు తెలుస్తోంది. 10 శాతం భూమి గ్రామ పంచాయతీకి ఇవ్వాల్సిన ఉండగా అది జరగటం లేదని వెంచర్ నిర్వాహకులు రహదారులు డ్రైనేజీలు ఏర్పాట్లు లేకుండానే ప్లాట్ల అమ్మకాలు జరుగుతున్నట్లు పలువురు అనుకుంటున్నారు. గత ప్రభుత్వంలో సొంత ఇంటి కలల సహకారం కొరకు ఒక ఉద్యోగి కుటుంబం ఎంతో ఇష్టంగా స్థలం కొనుక్కొని బ్యాంకు రుణం కొరకు వెళ్లగా గ్రామపం చాయతీ అప్రూవల్ తెమ్మని చెప్పడంతో అది వ్యవసాయ భూమి శాఖా పరంగా నాలా కట్టాలని రెవిన్యూ పరంగా అనుమతులు తీసుకోకపోవడంతో బ్యాంకు రుణానికి సంబంధించి తాము ప్లాన్ అప్రూవల్ ఇవ్వలేమని ఆనాడు అప్పుడున్న అధికారులు చెప్పినట్లు తెలిసింది.

























# కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతృప్తి..

● అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా. ● ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ ● రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...



**ఏలూరు/నూజివీడు,జూలై 3 (వార్తాప్రభ) :** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నూజివీడు పట్టణంలో గురువారం సాయత్రం 19,20,26,28 వార్డులు వివిధ శాఖల అధికారులు,పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్ళి, సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ఏమి పథకాలు అందుకున్నారు,ఇంకా ఏమి పథకాలు రావాల్సి ఉన్నాయి, ఉన్న సమస్యలను రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు కరపత్రాలను మంత్రి అందజేశారు.ప్రభుత్వ పథకాలు అమలు తీరుపట్ల ప్రజలను అడిగి తెలుసుకోగా ప్రతి ఒక్కరూ తమకు పథకాలు ద్వారా లబ్ధి చేకూరిందని ప్రధానంగా తల్లికి వందనం కింద పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి రూ 15 వేలు చొప్పున బ్యాంకులలో జమ అయ్యాయని, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాసు సిలిండర్లు, ఒకే సారి పెంచిన పెన్షన్ సొమ్ము, గుంతలు లేని రోడ్లు వంటివి అమలు చాలా చక్కగా జరిగాయని తెలిపారు.ప్రజలు కొన్ని సమస్యలను చెప్పగా వెనువెంటనే స్పందించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపట్ల ఇంటింటికి, గడపగడపకు ప్రజలను కలిసినప్పుడు ఆనందంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ప్రజా ప్రతినిధులుగా మాకు ఎంతో సంతృప్తి,ఆనందం కలుగుతుందని అన్నారు.గత ప్రభుత్వంలో,నేటి కూటమి ప్రభుత్వంలో ఏడాది పాలన తీరును బేరీజు వేసుకుంటూ కూటమి ప్రభుత్వ పనితీరును మెచ్చుకుంటున్నారన్నారు.గత ప్రభుత్వంలో పెన్షన్ వెయ్యి రూపాయలు పెంపు ఐదేళ్లు పట్టగా మన ప్రజా ప్రభుత్వంలో విడతలు వారీగా కాకుండా ఒకేసారి పెంచి, మూడు నెలలు బాకాయిలతో కలిపి అందజేశామన్నారు.వృద్ధులు, వితంతువులకు వెయ్యి రూపాయలు, దివ్యాంగులకు మూడు వేలు,పది వేలు చొప్పున పెంచి అందిస్తున్నామని తెలిపారు. నాడు విధ్వంసం పాలన సాగితే నేడు నిర్మాణ దిశగా పయనిస్తుందని అన్నారు.ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంఛనంగా ప్రారంభిస్తున్నామని మహిళలు సిద్ధంగా ఉండాలని అన్నారు.కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు ఆశీర్వదించాలని ప్రజలకు రుణం తీర్చుకునే విధంగా సేవకునిగా పని చేస్తామని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**కృత్తివెన్ను,జూలై 3 (వార్తాప్రభ) :** రాష్ట్ర పార్టీ ఆదేశాలతో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సారధ్యంలో జరుగుతున్న "సుపరిపాలనలో తొలి అడుగు"కార్యక్రమంలో భాగంగా కృత్తివెన్ను మండలం పరిధిలో ని చెరుకుమిల్లిలో మండల పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసి రావు మండల పార్టీ నాయకులు సమక్షంలో చెరుకుమిల్లి పంచాయతీలో197-198 బూత్ లలో ఇంచార్జ్ లు పట్టపు.నాగుల మీరా,నరాల తాతబాబు లతో కలసి కొన్ని ఇళ్లను సందర్శించి కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని సూపర్ సిక్స్ హామీ అమలు పట్ల వారి నుండి విశేష సానుకూల స్పందన లభించిందని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన కొన్ని మౌలిక సదుపాయాలు త్రాగు నీటి పైపు లైన్,చిన పాండ్రాక నుండి రోడ్,శ్మశాన వాటికకు C.C రోడ్ కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కూనసాని చిన్నా,నడకుదుటి ఆంజనేయులు,చేకూరి వెంకట రావు, యాదంరెడ్డి కొండ పట్టపు.రాధా కృష్ణ బుల్లెట్ శ్రీను, సైపు.ఆదినారాయణ, బండ్రెడ్డి.నాగబాబు. యర్రంశెట్టి.శ్రీను బాలాజీ, పెంకె.రాజు దాసరి నాగేశ్వరరావు,గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తరకటూరు గ్రామంలో సుపరిపాలలో తొలి అడుగు



**పెడన,జూలై 3 (వార్తాప్రభ) :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఇంటింటికి తిరుగుతూ ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అదేవిధంగా నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. గూడూరు మండలం తరకటూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు పెడన నియోజకవర్గం పరిశీలకులు గొట్టిముక్కల రఘురామరాజు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో కలిసి తరకటూరు గ్రామంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ విస్తృతంగా పర్యటించారు గ్రామం లో ఇంటింటికి తిరుగుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ప్రజలకు అందచేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.... ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు.... నియోజకవర్గ వ్యాప్తంగా నెల రోజులపాటు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో పింఛన్ల పెంపు అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ ఉచిత గ్యాస్ సిలిండర్లు తల్లికి వందనం తదితర పథకాలను అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ పోతన స్వామి నాయుడు టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోపి నాగబాబు సర్పంచ్ చిన్నం వెంకటరమణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బంటుమిల్లిలో ఘనంగా ప్రపంచ మెకానిక్ డే వేడుకలు...



**కృత్తివెన్ను,జూలై 3 (వార్తాప్రభ) :** బంటుమిల్లిలోని యువ గణేష్ మోటార్ సైకిల్ మెకానిక్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గురువారం నాడు ప్రపంచ మెకానిక్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పెన్నులను బహుకరించారు. అనంతరం అపరిష్కృతంగా ఉన్న మెకానిక్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని స్థానిక తహసిల్దార్ కాగిత పూర్ణచంద్రరావుకు వినతి పత్రం సమర్పి ంచారు. తాసిల్దారును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను బంటుమిల్లి మండలాల మెకానిక్ సోదరులు పాల్గొన్నారు....

# గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం...

-ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన,జూలై 3 (వార్తాప్రభ) :** గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. గురువారం నాడు మండల పరిధిలోని కూడూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా పర్యటించారు. ప్రభుత్వం గత సంవత్సర కాలంగా అమలు చేసిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. తొలుత గ్రామ పార్టీ అధ్యక్షుడు సొంటి రాము కార్యదర్శి కాగిత రవి ఇతర నాయకులు కార్యకర్తలు ఊరి చివరలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సలపాటి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ టిడిపి నాయకులు యరగని వీరరాఘవులు గంధం గోపాలకృష్ణ సమ్మెట రాంబాబు పరసా కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# యు టి ఎఫ్ కృత్తివెన్ను మండల నూతన కార్యవర్గం ఏర్పాటు...



**కృత్తివెన్ను,జూలై 3 (వార్తాప్రభ) :** యుటిఎఫ్ కృత్తివెన్ను మండలం నూతన కార్యవర్గం గురువారం స్థానిక ఏం ఆర్ సీ బిల్డింగ్ నందు యుటిఎఫ్ నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ సమావేశం లో యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శిగా ఉండి పురుషోత్తం, అధ్యక్షుడిగా సానా రామకృష్ణ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు జె లెనిన్ బాబు తెలిపారు నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు చర్చించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతనికి చేయడానికి ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు

# కృష్ణా మిల్క్ యూనియన్ ను అభివృద్ధి లో పరిగెత్తిస్తున్న చలసాని ఆంజనేయులు

## -నేడు చలసాని జన్మదినోత్సవం



**పెడన,జూలై 3 (వార్తాప్రభ) :** ఎంతో ఘన చరిత్ర కలిగిన కృష్ణా మిల్క్ యూనియన్ ను అభివృద్ధి విషయంలో చైర్మన్ చలసాని ఆంజనేయులు పరిగెత్తిస్తున్నారు. చైర్మన్ గా ఆయన బాధ్యతలు చేపట్టినప్పటినుంచి బాల రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా అనేక సంక్షేమ పథకాలను కూడా విజయవంతంగా అమలు చేస్తున్నారు. రైతులకు బోనస్ తో పాటు పాల సేకరణ ధరను అందించే విషయంలో కూడా ఎప్పటికప్పుడు సకాలంలో నిర్ణయం తీసుకుంటూ రైతుల అభిమానాన్ని పొందారు. ప్రతిరోజు ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ రైతులను స్వయంగా కలుసుకొని వారి సమస్యలు వింటూ పరిష్కారాలను కూడా తనదైన శైలిలో తెలియజేస్తున్నారు. పాల సేకరణ ధర లీటరుకు వంద రూపాయలు ఇవ్వాలనేది ఆయన లక్ష్యం గా వుంది.ఆ దిశగా పాలకవర్గం అధికారుల సహకారంతో ఆయన పని చేసుకుంటూ ముందుకు దూసుకుపోతున్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188